# పునః సంపాద్యము

**పాఠ్యోద్దేశం :** భూమిపై దేవుని రాజ్య చరిత్రలో ధర్మశాస్త్ర కాలము అతితక్కువ స్థాయి విషయమనియు, ఇశ్రాయేలీయుల ప్రవర్తనను పాపముగా గుర్తించుట ద్వారా ధర్మశాస్త్రము వారినెట్లు బందీలుగా చేసుకొనెనో చూపుట.

## ఉపోద్ఘాతము

*అబ్రాహాము పిలువబడినప్పుడు విశ్వాసమును బట్టి ఆ పిలుపునకు లోబడి తాను స్వాస్థ్యముగా పొందనైయున్న ప్రదేశమునకు బయలు వెళ్ళెను.*

*ఏలయనగా దేవుడు దేనికీ శిల్పియు నిర్మాణకుడునైయున్నాడో, పునాదులుగల ఆ పట్టణము కొరకు అబ్రాహాము ఎదురుచూచుచుండెను.*

*అయితే వారు మరి శ్రేష్ఠమైన దేశమును, అనగా పరలోక సంబంధమైన దేశమును కోరుచున్నారు. అందుచేత తాను వారి దేవుడనని అనిపించుటకొనుటకు దేవుడు వారిని గూర్చి సిగ్గుపడడు ఏలయనగా ఆయన వారికొరకు ఒక పట్టణము సిద్ధపరచియున్నాడు. హెబ్రీ. 11:8,10,16*

ఆయనకు **అనభ్యంతరకరమైన** యొక గుణమును దేవుడు అబ్రాహాములో కనుగొనెను. విశ్వాసమే ఆ గుణముగా గత పాఠములో గుర్తించియుంటిమి, కల్దీయుల ఊరునుండి దేవుడు అబ్రాహామును పిలిచినప్పుడు ప్రపంచ జనాభాలో అధిక భాగము విగ్రహముల నిమిత్తమై దేవుని విడిచిపెట్టియుండిరి. విగ్రహారాధన చేయుచుండిన జాతులను దేవుడు విసర్జించియుండెను. అయితే అది స్వల్ప కాలము మట్టుకే. విశ్వాసులకును ఆయన అధికబల (reinforcement) మిచ్చెను. లోకములోనికి క్రీస్తు రాకపూర్వము అత్యంత శక్తివంతములైన కొన్ని వాగ్దానములను వారికి అను గ్రహించుట ద్వారా దేవుడు అబ్రాహాము మరియు ఇస్సాకు, యాకోబులద్వారా కలిగిన అతని సంతానమును అధికముగా దీవించెను, దయచేసి ఆదికాండము 17వఅధ్యాయమును చదువుము. "నాతోడ" ని ప్రయాణము చేయుట ద్వారా తన వాగ్దానముల విషయమై అబ్రాహాము కుమారులకు దేవుడు సంపూర్ణ నిశ్చయత (assurance) నిచ్చుటకు ప్రయత్నించెను.

*దేవుడు అబ్రాహామునకు వాగ్దానము చేసినప్పుడు తన కంటె ఏ గొప్పవానితోడు అని ప్రమాణము చేయలేకపోయెను. గనుక తనతోడు అని ప్రమాణముచేసి,-నిశ్చయముగా నేను నిన్ను ఆశీర్వదింతును. నిశ్చయముగా నిన్ను విస్తరింపజేతును అని చెప్పెను. హెబ్రీ. 6:13,14*

ఇస్సాకు, యాకోబుల విశ్వాసమునుబట్టి దేవుడు అబ్రాహాముతో చేసిన నిబంధనలను, వాగ్దానములను తిరిగినూతన పరచెను (హెబ్రీ. 11:20,21; ఆది. 26:24; 28:13-15).

మార్త్యమానవుని కొరకైన దేవుని పథకములను (plans) క్రీస్తునందు ఏకముగా సమకూర్చుట (summing up) దేవుని యొక్క దీర్ఘకాలిక లక్ష్యమై (long range aim) యుండెను (ఎఫెసీ. 1:10). అబ్రాహాము కాలమందే అట్టి పరిచర్యను (admini stration) కార్యరూపమునకు తెచ్చుటకు దేవుడు సిద్ధపడియుండలేదు (మార్కు1:15; 1 తిమోతి. 2:6). తన సంకల్పము నెరవేర్చుకొనుటకు మనుష్యులతో ఆయన పని చేయునట్లు విశ్వాసము గలవారిని కలిగియుండుట ఎట్లు అనునది దేవుడు ఎదుర్కొనిన సమస్య. చరిత్రలో ఆయా సందర్భములలో విశ్వాసముగల ప్రజలు క్షీణించిపోవు ప్రాణులై (endangered species) పోయిరి. నోవహు, అబ్రాహాముల తరములు ఇందుకు తార్కాణములు. తనయొక్క నిబంధనలు, వాగ్దానములద్వారా విశ్వాసముగల ప్రజలనబడిన ఈ క్షీణించిపోవు ప్రాణాలను కాపాడుటకు దేవుడు గట్టి ప్రయత్నము (strong move) చేసియుండెను. అబ్రాహాము మరియు అతని సంతానముద్వారా యొక్క సుదీర్ఘకాలిక (extremely long range) పథకము వేయ బడినది. అయిన ప్పటికిని, ఐగుప్తులోనుండి ఇశ్రాయేలు కుమారులను వెలుపలికి తెచ్చుటకు తాను సిద్ధపడియుండినప్పుడు దేవుడు కొన్ని సమస్యలను ఎదుర్కొనవలసివచ్చెను. అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు అనువారి కుమారులలో సామాన్యముగా విశ్వాసము కనుగొనియుండక పోయినను దేవుడు వారితో పని చేయుటకు సిద్ధపడిన ఆ సమయమును గూర్చి మన పాఠము విపులముగా వివరించును.

## పాఠము

*కాగా దేవుడు వారి మూలుగునువిని, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులతో తాను చేసిన నిబంధనను జ్ఞాపకము చేసికొనెను. దేవుడు ఇశ్రాయేలీయులను చూచెను దేవుడు వారియందు లక్ష్యముంచెను. నిర్గమ. 2:24,25*

వారి విశ్వాసము నాధారముచేసికొని ఎవరితో దేవుడు నిబంధనలను చేసి యుండెనో ఆ ప్రజలలో ఆయన **విశ్వాసము కనుగొనకుండినపుడు** దేవుడు వారితో ఎట్లు వ్యవహరించెను? దేవుని రాజ్య చరిత్రలో ఎవరితోను ఎన్నడును వ్యవహరించి యుండనంతటి అతి తక్కువస్థాయి విధానమును దేవుడు ఉపయోగించెననునది సమాధానమైయున్నది. వారిని తిరిగి విశ్వాస నియమమునకు నడిపించు బాల శిక్షకుడిగా ధర్మశాస్త్రవిధానము దానితోపాటు దైవీక ప్రభుత్వము (theocratic form of government) ను ఆయన ఉపయోగించెను. దేవుడు ఎన్నడును తానుచేసిన యొక వాగ్దానమును నెరవేర్చక మానడనియు, నిబంధనను నెరవేర్చకుండ మార్పు చేయుడనియు, మనము గ్రహింపవలసియున్నది. అయితే, సహవాసమునకు ఆధారమైన విశ్వాసములేని ప్రజలను ఆయన పాలింపలేడు. కావున, యాధాస్థితికితెచ్చు కార్యక్రమము (recovery operation)గా ధర్మశాస్త్ర యుగము స్థాపింప బడవలసి యుండెను. అబ్రాహాము సంతానమందు విశ్వాసము స్థాపింపబడిన పిదప దేవుడు తన నిబంధనలను కొనసాగిస్తాడు. (గలతీ. 3:23).

మోషేకు దేవుడనుగ్రహించిన ధర్మశాస్త్రము ప్రవేశ పెట్టబడుటకైన దేవుని కారణముల విషయములో క్రొత్తనిబంధన చాలా స్పష్టముగానున్నది. ప్రతీనోరు మూయ బడుటకును సర్వలోకము దేవునికి ఉత్తరవాదులౌటుకు లేక దేవుని చిత్తమునకు పాత్రమగునట్లును ధర్మశాస్త్రము అనుగ్రహింపబడెను. ధర్మశాస్త్రము వలననే పాపము అనగా ఎట్టిదో తెలియబడినది (రోమా. 3:19, 20) మెస్సీయ వచ్చువరకు ధర్మశాస్త్రము ఇశ్రాయేలీయుల కొరకైన తాత్కాలిక ఏర్పాటు (గలతీ. 3:19). దేవుని ప్రజలను క్రీస్తు నొద్దకు నడిపించు బాలశిక్షకుడుగా అది పనిచేసినది (గలతీ. 3:24) భౌతికవసరతల ఆధారముపై ధర్మశాస్త్రము మరియు లేవీయ యాజకత్వము స్థాపించబడినవి (హెబ్రీ. 7:16).

ఆ కాలముందు ఇశ్రాయేలు ప్రజల పరిస్థితిని ఆలోచించినయెడల ధర్మశాస్త్రము ఆ సమయములో ఎందుకీయబడినదో మనము గ్రహించుకొనగలము. ఐగుప్తీయులు వారిని బానిసలుగా చేసికొని నాలుగువందల సంవత్సరములపాటు బాధించిరి (అపొ. కార్య. 7:6). ఐగుప్తులో ఇశ్రాయేలీయుల అధికారులు విగ్రహారాధికులు. ఇశ్రాయేలీయులు ఇదే ఆచారమును పాటించిరి (నిర్గమ. 32:4). వారు మెడవంచని ప్రజలై, కనానుకు పోవు మార్గములో దానిని వారు పదేపదే నిరూపించుకొనిరి. వీరు లోబడ నొల్లనట్టియు, మూర్ఖమైనట్టియు, మెడవంచని ప్రజలుగా నుండిరని ద్వితీయోప దేశ కాండములోని మోషే ఉపన్యాసముల నుండి మనము కనుగొనగలము (నిర్గమ.32:9). మోషే చెప్పినదానిని చాల సంవత్సరముల తర్వాత స్తెఫను ప్రతిధ్వనింపచేసెను (అపొ. కార్య. 7:51). యెహోవా తమ్మును దహింపక మానలేనంతగా తరచు వారాయనకు కోపమును రప్పించిరి (నిర్గమ. 33:3). ఉదాహరణకు సంఖ్యాకాండము 16వ అధ్యాయములో కోరహుతోపాటు రెండువందల ఏబది మంది నాయకులను దేవుడు సంహరించుటను గూర్చి మనము చదువుదము. అయినను, ప్రజలు అప్పటికి సణుగుచుండి, ఇంకను పద్నాలుగువేల ఏడువందల మంది ఇతరులు దేవుని చేతిలో చని పోయిరి. వారు స్వచిత్తాను సారులైన యొక ప్రజలై యుండిరి. దేవుని ప్రజలచేతదేవుని చిత్తమెచట హత్తుకొనబడుచుండునో అచటనే దేవుని రాజ్యముండును. ఇశ్రాయేలీయులు దేవునికి లోబడలేకపోయిరి కావున దేవుడు అవిధేయులైన ఇశ్రాయేలీయులను తన రాజ్యములోనుండి తొలగించివేసెను.

ప్రతీ నోరు మూయబడి, అందరిని దేవునికి లెక్కఅప్పగించువారిగా చేయుట **ధర్మశాస్త్రము యొక్క** లక్షమైయుండెను. ప్రతీ పాపమును జాబితాలో చూపించుట ధర్మశాస్త్రము చేసిన విధియైయున్నది. తత్ఫలితముగా, పాపము చేసినప్పుడు ప్రజలు దోషారోపణ స్పందన (guilt response)ను కలిగియుండిరి. "... ధర్మశాస్త్రమువలననే గాని పాపమనగా ఎట్టిదో నాకు తెలియకపోవును ఆశింపవద్దని ధర్మశాస్త్రము చెప్పని యెడల దురాశయన ఎట్టిదో నాకు తెలియక పోవును," అని పౌలు చెప్పెను (రోమా. 7:7). మారుమనస్సు పొందినవారికొరకొక **బలి** అందు బాటులో నుండెను. మారు మనస్సు పొందనివారికి శిక్ష అమలు జరుపబడినది. ఈ క్రింది లేఖనములు అందుకు ఉదాహరణములు.

> *ఒకడు యెహోవాకు విరోధముగా ద్రోహముచేసి పాపియైనయెడల, అనగా తనకు అప్పగింపబడినదాని గూర్చియేగాని తాకట్టు ఉంచిన దాని గూర్చియేగాని, దోచుకొనిన దానిగూర్చియేగాని, తన పొరుగు వానితో బొంకినయెడల నేమి. అతడు యెహోవాకు తన అపరాధ విషయములో నీవు యేర్పరచువెలకు మందలోనుండి నిర్దోషమైన పొట్టేలును యాజకుని యొద్దకు తీసుకొనిరావలెను. లేవీ. 6:2,6*
>
> *ఒకడు సొమ్మయినను సామానైనను జాగ్రత్తపెట్టుటకు తన పొరుగు వానికి అప్పగించి నప్పుడు అది ఆ మనుష్యుని ఇంటనుండి దొంగిలింపబడి ఆ దొంగ దొరికినయెడల వాడు దానికి రెండంతలు అచ్చుకొనవలెను. నిర్గమ. 22:7*

ధర్మశాస్త్రవిధానము కుటుంబములలో సాధారణ తల్లిదండ్రులు (normal parents) తమ పిల్లలను పెంచగోరు రీతిలాంటిదికాదు. తన ఇంటివారిని దేవుడు ఏలగోరిన విధమదికాదు. అయితే విశ్వాసహీనులైన పిల్లలను దేవుడు ఆ విధముగానే ఏలెను. ధర్మశాస్త్రము జీవము కొరకైన ఫలమును ఫలింపలేదు అది మరణమును తెచ్చినది (రోమా. 7:5). పాపియగుట చెడ్డ విషయమే కాని పాపి తాను పాపినని గ్రహింపక పోవుట అత్యంత దౌర్భాగ్యమైన విషయము. ఐగుప్తులో తన ప్రజలను దేవుడు ఈ స్థితిలోనే కనుగొనెను. క్రీస్తు కాలములో కూడ ఇశ్రాయేలీయులు ఇదే పరిస్థితిలో ఉన్నందున, మీరు "గ్రుడ్డివారైతే మీకు పాపము లేక పోవునుగాని, చూచు చున్నామని మీరిప్పుడు చెప్పుకొనుచున్నారు గనుక మీ పాపము నిలిచియున్న" దని క్రీస్తు చెప్పెను (యోహాను 9:41). తమ పాపమును గూర్చి తామెరిగినవారిగా పాపులను చేయుట ధర్మశాస్త్రముయొక్క ఉద్దేశ్యమైయుండెను. ధర్మశాస్త్రము ప్రజల పాపమును వారికి ఆరోపించినది. లేక పాపమును గూర్చి వారిని ఒప్పింపజేసినది (రోమా. 5:13) తమ దేవుని విషయములో మృతులైయున్నారని వారు ఎరుగునంతగా ప్రజలలో పాపేచ్ఛలను రేకెత్తించుట లేక విస్తరింపజేయుట దాని ఉద్దేశ్యమై యుండెను (రోమా. 3:19,20; 5:20; 7:5). దేవుని సేవించు విషయములో తీవ్రతగలవారు ఆయన చిత్తమునకు లోబడుచునేయుండిరి.

ఆ కాలములోని కొద్దిమంది విశ్వాసులలో మోషే ఒకడైయుండెను (హెబ్రీ. 11:23-29). ఒక్క జాతిగా అవిశ్వాసులైన ఆనాటి ప్రజలతో దేవుడు పనిచేయునట్లు ఉపవాస ప్రార్థనలతో దేవుని ఒప్పింపగల సమర్థుడతడు. ఒక సందర్భములో దేవుడు ఇశ్రాయేలీయులను పూర్తిగా సంహరించివేసి మోషే కుటుంబముతో ప్రత్యేక జనాంగమును ప్రారంభింప సిద్ధమాయెను (ద్వితీ. 9:14-29). దేవుడు రోషము గల వాడును, దహించు అగ్నియైయున్నాడు (ద్వితీ. 4:24). అయినప్పటికిని, విశ్వాసులైన పితరులైన అబ్రాహాము ఇస్సాకు, యాకోబులకు తానుచేసిన నిబంధన,

ప్రేమలను బట్టి మరియు మోషే విన్నపమును బట్టి దేవుడు వారిని నాశనము చేయలేదు (ద్వితీ. 4:37; 7:7,8).

అమోరీయుల అక్రమము సంపూర్ణముకాగా ఇశ్రాయేలీయుల పితరులకు తాను చేసిన వాగ్దానములను నెరవేర్చుటకు దేవుడు క్రియ నారంభించెను (ఆది. 15:16). పిల్లలను కనానుకు తిరిగి తీసుకువెళ్ళుటకు ఆయన సిద్ధమాయెను. తానే వారి సృష్టి కర్తయని ఇశ్రాయేలీయులను ఒప్పింపచేయుట దేవుడు చేయ వలసిన మొదటిపనియై యుండెను. "ఆయనే దేవుడు" అని చూపుటకు ఆయన అద్భుతక్రియలు చేసెను (ద్వితీ. 4:35). ఎఱ్ఱసముద్రమును ఆయన పాయలుగా విభాగించెను. ఐగుప్తు సేనలను నాశనము చేసెను (నిర్గమ. 14:16). విగ్రహములను ఆరాధించినవారిలో నుండి ఇశ్రాయేలీయులను దేవుడు ఖండితముగా వేరు గావించెను. ముందుగా ఐగుప్తీయుల నణచివేయుటద్వారా, ఆ మీదట కనానీయులను హతమార్చుటద్వారా ఆయన దీనిని చేసెను (ద్వితీ. 7:1-6). ఇశ్రాయేలీయులు ఎంతో మంచివారైనందున దేవుడు ఇతర జనాంగములను నాశనము చేయలేదు. కాని, ఈ జనాంగములు ఎంతో దుర్మార్గులైయుండి నందున నాశనము గావింపబడిరి. వారు విగ్రహారాధనను జయించి, జీవముగల దేవుని సేవించునట్లు, అట్టి జనాంగములో నుండి ఇశ్రాయేలీ యులను వేరుచేయు పద్ధతిని దేవుడను సరించెను (ద్వితీ. 9:4-6).

వారి పాపములను ఎత్తిచూపునట్లు ధర్మశాస్త్రనియమావళి (a set of laws) అనుగ్రహించుట దేవుడు ఇశ్రాయేలీయులకు చేసిన తదుపరి కార్యము. దేవునితో వారి సంబంధమును, అలాగే ఇతరులతో వారి సంబంధమును ఈ నియమములు నిర్దేశించును (set forth). దేవుని పిల్లలుగా పూర్తి హక్కులతో దేవునితో ఆరోగ్యకరమైన సహవాసమునందించు, జీవనియమమును వారు అతిక్రమించారు (గలతీ. 3:19; 4:5). జీవ నియమమును వారి హృదయముల మీదను, మనస్సుల లోను వారు దేవునిని వ్రాయ నీయకుండినందున, అప్పుడాయన వారి ధర్మశాస్త్రమును రాతిపలకలపై వ్రాసెను. మోషే ధర్మశాస్త్రము, వైఖరుల (attitudes)తో కంటె ప్రవర్తన (behavior) తోనే ఎక్కువగా వ్యవహరించినది (ద్వితీ. 5:22). యేసు ఇప్పుడు మన వైఖరులతోనే వ్యవహరించు చున్నాడు. ఏలయనగా, ధర్మశాస్త్రము ఇశ్రాయేలీయులను మరింత ఉన్నత స్థాయి ఆత్మీయతకు నడిపించినది (మత్తయి 5:21-28; గలతీ. 4:2).

దశమ భాగములను స్వీకరించుట ద్వారాను, పేదలకు సహాయము చేయించుట ద్వారాను ఇశ్రాయేలీయులు దాతలుగా (givers) నుండునట్లు దేవుడు నేర్పించెను (ద్వితీ. 14:22; 15:1-8). అదృశ్య (abstract) మైనది గాక దృశ్యమైనట్టి యెక ఆరాధన పద్ధతిని దేవుడు వారికి అనుగ్రహించెను (నిర్గమ. 40:34-38; యోహాను 4:23). ఇశ్రాయేలీయుల భ్రష్టత్వమే దీనికి హేతువు. ధర్మశాస్త్రము ప్రతినిత్యము చదువ బడుచుండుట వలనను, పాటలు పాడుటద్వారాను వారు ఎల్లప్పుడు బోధనేర్చు కొనుచుండిరి (ద్వితీ. 31:11, 19). విస్తృతమైనట్టియు, దీర్ఘకాలికమై నట్టియు ఆరాధన కాలములు ఎన్నో పాటింపబడుచుండెను. ద్వితీ. 16వ అధ్యాయము. అనేకమైన సాధారణ అర్పణలతోపాటు ప్రతి తరహా పాపమునకు బలులు అర్పింపబడినవి. రక్త ప్రోక్షణబలులు తప్పనిసరియైనవి. ఏలయనగా "రక్తములో ప్రాణమున్నది." (లేవీ. 17:14).

ప్రతిపాపమును ప్రజలు ఎరుగునట్లు చేయుటకు లేవీకాండములో హెచ్చరికలు అనుగ్రహింప బడెను. కావున వారు శుద్ధీకరణ (cleansing) కొరకైన అవసరత యుండి నట్లు అనుభూతిచెందిరి. జారత్వము స్పష్టముగా నిర్వచింపబడి. నేరముగా ఎంచబడినది. స్త్రీ పురుషులిరువురును నీతిగల వారుగనుండు బాధ్యతను కలిగి యుండిరి (ద్వితీ. 22:13). ఈ నియమములన్నియు ఇశ్రాయేలీయుల కొరకైన పౌరచట్టము అనియు ఆత్మీయచట్టము (spiritual law)ని మనము గుర్తింపవలసి యున్నది. కావున, నేడు పౌరచట్టము ఏ విధముగా అమలు జరుప (enfoce) బడుచున్నదో అదేవిధముగా అవి అమలు జరుపబడినవి. అనేక నేరములకు శిక్ష మరణమే (ద్వితీ. 22:21).

ఇశ్రాయేలీయులను తమ దాస్యములో దిగిన భ్రష్టత్వపు లోతులలోనుండి పైకి తెచ్చుటకు అరణ్యములో నలుబది సంవత్సరములలో వారి సంచారసమయములో వారికొరకు దేవుడు ఎంతో చేసెను. అయినను ప్రయాణపు ముగింపులో కూడ ఆత్మీయముగా వారప్పటికి ఎంతో దూరము ప్రయాణము చేయ వలసియున్నదని మోషే గుర్తించెను (ద్వితీ. 29:2-4). తమ అవిశ్వాసమును బట్టియే వారు విశ్రాంతిలో ప్రవేశింపలేకపోయిరని హెబ్రీ గ్రంథకర్త చెప్పినట్లుగా విశ్వాసులప్పటి కింకను "క్షీణించి పోవు ప్రాణులు" గానే యుండిరి (హెబ్రీ. 3:19).

ఐగుప్తును విడిచినప్పుడు ఇరువది సంవత్సరముల ప్రాయము గలవారైయుండిన వారిలో ఇరువురు మాత్రమే యొర్దాను నది దాటి వాగ్దాన భూమిలో కాలు పెట్టుటకు సమర్థులై యుండిరి (ద్వితీ. 1:35-49; సంఖ్యా. 32:11,12). వారి పిల్లలు దేవుని పట్ల విశ్వాసమును చూపుట కనుగొనుట ఆదరణకరముగానున్నది. వారు తిరుగుబాటు చేయక పూర్వము రమారమి మూడు వందలయేడ్లు వారి సంతానమును దేవుడు రాజుగా పరిపాలింప సాధ్యమాయెను.

## చర్చ కోసం ప్రశ్నలు

1. దేవునికి అనభ్యంతరకరమైన ఏ గుణమును అబ్రాహాము కలిగియుండెను?
2. అబ్రాహాము కాలములోని విశ్వాసులను కాపాడుటకు దేవుడు ఎట్టి యేర్పాట్లు గావించెను?
3. దేవుని ప్రజలకొరకై ధర్మశాస్త్రము ఎట్లు పునఃసంపాద్య కార్యక్రమము ఆయెనో వివరింపుము?

4. క్రొత్త నిబంధన ప్రకారము ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశ్యమేమై యుండెను?
5. ఇశ్రాయేలీయుల శీలము యొక్క సమస్యను వివరింపుము?
6. ధర్మశాస్త్రము ఎట్లు దేవుని ఉద్దేశ్యమును నెరవేర్చియుండెను?
7. సృష్టిలో దేవుని సంపూర్ణమైన సంకల్పమును మనము ఆలోచించినప్పుడు, మోషే ధర్మశాస్త్రము తాత్కాలిక యేర్పాటని మనమెందుకు అంగీకరింపవలసియున్నది?
8. ఇశ్రాయేలు జనాంగమును దేవుడు అరణ్యములో ఎందుకు నాశనము చేయ లేదు?
9. ఐగుప్తులోనుండి ఇశ్రాయేలీయులను దేవుడు వెలుపలికి నడిపింపనారంభించి నప్పుడు వారిన ఏ విషయములో ముందుగా ఒప్పింపవలసి యుండెను?
10. ఇశ్రాయేలీయులలో దాతృత్వహృదయమును వృద్ధిచేయుటకు దేవుని కార్యక్రమమేమై యుండెను?
11. ఇశ్రాయేలీయులు తమ పాపమునకు హేతువైన దానిని జయించుటకు ధర్మశాస్త్రము మరియు బలులు అనువాటి సమ్మేళనము ఎట్లు సహాయపడెనో చూపుము?
12. ఇశ్రాయేలీయులకు ధర్మశాస్త్రమును దేవుడు రాతిపలకలపై ఎందుకు వ్రాసెను?